జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ ఆదివారం 20 సెప్టెంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 235 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

# ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి



- ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే భూపతి రెడ్డి
- ఆర్డీవో నేతృత్వంలోని ఎమ్మార్వోల బృందంతో ఎమ్మెల్యే సమీక్ష
- 22(ఏ) జాబితా పై సమీక్ష
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కీలక సూచనలు

**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియతో పాటు 22(ఏ) భూముల సమస్యలు, రెవెన్యూ అంశాలపై నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్డీవో రాజేందర్ నేతృత్వంలో నియోజకవర్గంలోని నిజామాబాద్ రూరల్, మోపాల్, డిచ్‌పల్లి, ధర్పల్లి, జక్రాన్‌పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండలాల తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏ ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో జారీ చేసిన నోటీసులను సంబంధిత వ్యక్తులు స్వీకరించేలా చూడడంతో పాటు, వాటికి సంబంధించిన అంశాలను వేగంగా పరిష్కరించాలని - మిగతా 2లో

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 19**

ముప్కాల్ మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించేందుకు అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్నం గౌరవ ఎంపీడీవో బి. రమేష్, ఎస్ఐ కె. కిరణ్ పాల్, ఎంపీవో మధుకర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు, నిమజ్జనానికి సంబంధించిన రోడ్డు మార్గం, రివర్స్ పంపింగ్ జీరోపాయింట్ వద్ద ఉన్న భారీ గేట్లు, నిమజ్జన స్థలంలో భద్రతా ఏర్పాట్లపై అధికారులు, గ్రామ పెద్దలు చర్చించారు. అనంతరం జీరో పాయింట్ ప్రాంతాన్ని అధికారులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సందర్శించి వరద కాలువ, ప్రాజెక్టు నీటి సామర్థ్యం, నిమజ్జనానికి అనువైన ప్రాంతాన్ని పరిశీలించారు. అదేవిధంగా నిమజ్జన స్థలానికి వెళ్లే రోడ్డు మార్గాన్ని శుభ్రపరచడం, అవసరమైన చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయడం, భక్తులు మరియు గణేష్ మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం వంటి అంశాలపై చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చారు. వినాయక విగ్రహాలు పెద్ద పరిమాణంలో ఉండటంతో నిమజ్జనం సమయంలో భారీ గేట్ల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ విషయంపై శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులతో అధికారులు చర్చించగా, ప్రాజెక్టు అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కట్ట మహేష్, కార్యవర్గ సభ్యులు, గ్రామ పెద్దల గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గడ్కోలు గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సిరికొండ, ప్రజా జ్యోతి**

సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పేదలకు వరమైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామానికి చెందిన 14 మందికి సర్పంచ్ సంద్ర లత శంకర్ పంపిణీ చేయడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పూర్ గంగారెడ్డి తెలిపారు లబ్ధిదారుల పేర్లు హో న్నాజిపేట్ బోర్రన్న 60000, ద డిగా రవీందర్, 56000, నిమ్మ రాజుల సుధీర్,32000, కాసుల దశరథ్,34000, ఆకుల సాయన్న,32000, ఎగ్గడి రాజన్న,30000, నీరటి వేదాన్స్24000, భీమనబోయిన నిత్య,20000, సుద్దాపల్లి ఆదర్శని,19500, మెండే ప్రవీణ్,19000, చేగంటి గంగాధర్ 14500, అబ్దుల్ రుకియా,13000, కే దశరథ్ 11500, డి రవీందర్,10000 చొప్పున మొత్తం 377500 విలువైన చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పూర్ గంగారెడ్డి తెలిపారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి వార్డు మెంబర్లు తలారి హేమంత్, గంభీరావుపేట్ అఖిల్, కోమ్మేటి గంగాధర్, బుక్య గంగాధర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల లింబన్న, జానకంపేట భాస్కర్ రెడ్డి,కామారెడ్డి సంతోష్ రెడ్డి, వెలమ భానుచందర్ రెడ్డి, లింగంపల్లి పోచయ్య, సుభాష్, లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు




# భూ కబ్జాలపై ఉన్న శ్రద్ధ విద్యపై లేదు

విద్యా, వైద్యం, సేద్యం ఇది ప్రజల ఆకాంక్ష




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

నాణ్యమైన విద్య అందించేంతవరకు ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని అందరూ కలిసి ప్రభుత్వాన్ని నిలదీయాలని అప్పుడు మాత్రమే వారు వైఖరి మార్చుకొని, నాణ్యమైన విద్య అందించేందుకు ముందుకు వస్తారని, తెలంగాణ విద్యా కమిషన్ మాజీ చైర్మన్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి అన్నారు.మూడు లక్షల రాష్ట్ర బడ్జెట్లో ప్రతి సంవత్సరం రూ.6 వేల కోట్లు ఇస్తే 2 వేల స్కూళ్లు బాగుపడుతాయని, ఆయన అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లెక్కకు మించి భూ కబ్జాలు జరిగాయని, విద్యను విస్మరిస్తూ ఎన్నికల కొరకు కొన్ని ప్రాజెక్టులను ప్రారంభించి లబ్ధి పొందారని , డబల్ బెడ్ రూములు, ప్రాజెక్టులు ఈ కోవకే చెందుతాయని, ఆయన అన్నారు. తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా బస్ యాత్రలో భాగంగా శనివారం పెన్షనర్స్ భవనంలో లో మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు, ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రూ. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న రాష్ట్రంలో స్కూళ్లకు ఇవ్వడానికి - మిగతా 2లో

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

**సిరికొండ ప్రజా జ్యోతి**



సిరికొండ మండల కేంద్రంలోని.. మెట్టు మర్రి తాండ గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాల లో సర్పంచ్ తిరుపతి నాయక్ విద్యార్థులకు పాఠశాల కు వచ్చిన దుస్తులను పంపిణి చేసారు సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డీ విద్యా శాఖ ను అభివృధి చేయుటలో తన వంతు కృషిగ ప్రపంచం లొ తెలంగాణను విద్యా రంగంలో మొదటి స్థానంలో నిలపాలని పాటశాల విద్యార్థులకు నాణ్యతతో కూడిన పాఠ్యపుస్తకాలు దుస్తులు ఉచితంగా పంపిణి చేస్తున్నారు వీటితోపాటు మెట్టుమర్రి తాండ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని మెప్పించి తమ స్వంత నిధులతో సర్పంచ్ కేతావత్ తిరుపతి ఉపసర్పంచ్ గొప్యా నాయక్ పాఠశాల విద్యార్థులకు తెల్ల దుస్తులను మరియు బ్లాక్ అండ్ వైట్ షూస్ పంపిణి చేసారు మ పాఠశాల అభివృద్ధిలో పలుపంచుకుంటున్న శాసన సభ్యులు రేకుల పల్లి భూపతి రెడ్డీ ధన్యవాదములు ఈ కార్యక్రమంలొ సీనియర్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్ ఉప సర్పంచ్ గొప్యా నాయక్ మాజీ సర్పంచ్ బాల్సింగ్ మాజీ ఉప సర్పంచ్ అజ్మీరా జగన్ నాయక్ పాఠశాల ఉపాధ్యాయురాలు సరోజ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాంజి వీడీసీ శంకర్ సంతోష్ పంతుల్ గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు

# పాముకాటు నివారణ అవగాహన కార్యక్రమం



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పాముకాటు నివారణ మరియు సకాలంలో చికిత్స పొందడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులు, వారి సహాయకులు ప్రజలకు పాముకాటు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స ఆసుపత్రికి త్వరగా చేరుకోవాల్సిన ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సురేష్, మెడికల్ ఆఫీసర్, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా వ్యవసాయ పనులు చేసే సమయంలో, రాత్రివేళల్లో,వర్షాకాలంలో పాముకాటు ప్రమాదం ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపారు.పాముకాటును నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పొలాల్లో, పొదల్లో పని చేసేటప్పుడు బూట్లు, చేతులకు రక్షణ కలిగించే దుస్తులు ధరించాలి. రాత్రివేళల్లో బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా టార్చ్ లైట్ ఉపయోగించాలి. ఇళ్ల చుట్టూ పొదలు, చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి. రాళ్లు, కట్టెలు, పాత వస్తువులు లేదా పొదల్లో చేతులు పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఇళ్లలో ఎలుకల బెడదను తగ్గించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.

**పాము కరిచినప్పుడు ఏమి చేయాలి....!**

పాము కరిచిన వ్యక్తిని ప్రశాంతంగా ఉంచి, కదలికలను సాధ్యమైనంత వరకు తగ్గించాలి. కరిచిన అవయవాన్ని స్థిరంగా ఉంచి, వీలైనంత త్వరగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలి. అవసరమైనప్పుడు ఆసుపత్రిలో యాంటీ స్నేక్ వెనం చికిత్స అందుబాటులో ఉంటుంది.

**చేయకూడని పనులు..!**

పాము కరిచిన ప్రదేశాన్ని కత్తితో కోయడం, నోటితో విషాన్ని పీల్చడం, గట్టిగా తాడు కట్టడం,మంచు రసాయనాలు,ఆకులు లేదా ఇతర స్థానిక మందులు పూయడం వంటి పద్ధతులను పాటించకూడదని ప్రజలకు వివరించారు. పామును పట్టుకోవడానికి లేదా చంపడానికి ప్రయత్నించకుండా, బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందించడమే ముఖ్యమని సూచించారు.పాము కాటు విషయంలో ప్రతి నిమిషం విలువైనదే ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి తీసుకెళ్లడం ప్రాణాలను కాపాడుతుంది. అని డాక్టర్ ఎం. సురేష్ తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో సిబ్బంది పాల్గొని ప్రజలకు పాముకాటు నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు సకాలంలో వైద్య సేవలు పొందడం గురించి వివరించారు.

## విజన్ ప్రణాళికపై మండల సమాఖ్య సభ్యులకు శిక్షణ



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** స్వయం సహాయక సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ఎల్లారెడ్డి మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం మోడల్ మండల క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ విజన్ ప్రణాళికపై అధికారులు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ఈసీ మెంబర్లు, వీవోఏలు పాల్గొని రాబోయే ఐదు సంవత్సరాలలో ప్రతి కుటుంబం సాధించాల్సిన జీవనోపాధుల లక్ష్యాలపై సీఈఆర్పీ , సీపీపీ లు కవిత, రామాదేవి చార్ట్స్ ద్వారా వివరంగా అవగాహన కల్పించారు.ప్రతి గ్రామ సంఘం పరిధిలోని సభ్యుల వ్యక్తిగత మరియు కుటుంబ ఆదాయ వనరుల గుర్తింప– 5 ఏళ్లలో కుటుంబం సాధించాల్సిన ఆర్థిక ప్రగతికి విజన్ డాక్యుమెంట్ తయారీ – వ్యవసాయం, పశు పోషణ, చిన్న వ్యాపారాలు వంటి జీవనోపాధుల బలోపేతానికి ప్రణాళి– ఎంసీఎల్ ఎఫ్ ద్వారా మహిళా సంఘాలకు అందనున్న సహాయ సహకారాలపై చర్చ ఈ సందర్భంగా ఏపీఎం రాంనారాయణగౌడ్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబానికి ఒక స్పష్టమైన జీవనోపాధి ప్రణాళిక ఉంటేనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని, అందుకే ఈ విజన్ ప్రణాళిక చాలా కీలకమని అన్నారు. వీవోఏలు క్షేత్రస్థాయిలో గ్రామ సంఘాలతో సమన్వయం చేసుకుని ఈ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, మండల సమాఖ్య అకౌంటెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివనగర్ లొ డిజిటల్ క్రాప్ సర్వే



**సదాశివనగర్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో డిజిటల్ క్రాఫ్ట్ సర్వే నిర్వహించడం జరిగిందని వ్యవసాయ విస్తీర్ణ అధికారి కవిత ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ విస్తీర్ణ అధికారి మాట్లాడుతూ రైతులు తమ పోలాల్లో సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ సర్వేలొ నమోదు సమయంలో తప్పనిసరిగా పొలాల వద్ద అందుబాటులో ఉండి సర్వే సిబ్బందికి సహకరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి రైతులకు చెప్పడం జరిగింది. ఈరోజు సదాశివనగర్ గ్రామంలో డిజిటల్ సర్వే ను పరిశీలించడమైనది.పంట నమోదు అనంతరం ఆ వివరాలను మెసేజ్ రూపంలో రైతుల ఫోన్లకు మెసేజ్ రావడం జరుగుతుంది. రైతులు వచ్చిన మెసేజ్ ను పంటల వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ రెడ్డి మల్లేష్, ప్రభాకర్, సాయిలు, గంగామణి, రైతులు పాల్గొనడం జరిగింది అన్నారు.

## తల్లిదండ్రుల సమావేశం నిర్వహణ

--ఆదర్శ పాఠశాల లొ తల్లిదండ్రుల సమావేశం

--ప్రిన్సిపల్ రాజారెడ్డి



**సదాశివనగర్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది అని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. తెలిపారు. ప్రిన్సిపల్ రాజారెడ్డి. మాట్లాడుతూ ఈ సమావేశంలో గత నెలలో తల్లిదండ్రులు ఇచ్చిన వాగ్దానాల గురించి గుర్తు చేయడం జరిగింది అలాగే ఈ నెలకు సంబంధించి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ఇంటిదగ్గర పాఠశాలలో జరిగిన విషయాల గురించి ఇంగ్లీషులో మాట్లాడే విధంగా ప్రోత్సహించాలని సూచించాం ఇంగ్లీష్ లో ప్రతిభగలిగిన విద్యార్థులచే డ్రామా కన్వర్జేషన్ ఒక పండగ అంశంపై మాట్లాడించడం జరిగింది ఈ విషయాలలో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేసిన విద్యార్థుల ప్రతిభను గుర్తించి అభినందించడం జరిగింది. విద్యార్థుల ప్రగతి గురించి ఉపాధ్యాయుల ద్వారా తల్లిదండ్రులు తెలుసుకున్నారు. ఈరోజే నో బ్యాగ్ డే సందర్భంగా విద్యార్థులు సదాశివనగర్ లోని యూనియన్ బ్యాంకు ను సందర్శించి బ్యాంక్ రోజువారి వ్యవహారాల గురించి తెలుసుకున్నారు. బ్యాంకులో కస్టమర్ డిపాజిట్ విడ్రాల్ వంటి హోచర్ల గురించి లోన్స్ గురించి బ్యాంకు సిబ్బంది విద్యార్థులకు వివరించడం జరిగింది మధ్యాహ్నం సమయంలో వివిధ ఆక్టివిటీస్ విద్యార్థులు ప్రదర్శించడం జరిగింది పిఎం శ్రీ ద్వారా వివిధ అంశాలలో నైపుణ్యం పొందిన వాటిని విద్యార్థులు ప్రదర్శించి చూపించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రి తల్లిదండ్రుల సమావేశానికి హాజరై తమ పిల్లల నైపుణ్యాన్ని తెలుసుకోవాలని సూచించడం జరిగింది.

## మండల మున్నూరు కాపు కార్యవర్గానికి సన్మానం

-- ల్యాగల మహిపాల్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం మున్నూరు కాపు మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా ల్యాగల మహిపాల్,ప్రధాన కార్యదర్శి బండి లింగం, గౌరవ అధ్యక్షులు చెన్నం శెట్టి రమేష్, ప్రచార కార్యదర్శిగా కడెం సాయికుమార్,లను ఏకగ్రీవ ఎన్నుకున్నారు. తదుపరి మద్దికుంట గ్రామానికి చెందిన పైడాకుల లింగం కూతురు మేఘన మెడిసిన్ లో ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్ సాధించినందుకు గాను మున్నూరుకాపు జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్,జిల్లా కమిటీ అభినందనలు తెలపడం జరిగింది. మండల శాఖను జిల్లా శాఖ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడెం శ్రీకాంత్,కాల హనుమాన్లు,అంజయ్య, ఆంజనేయులు, వెంకట్రాజ్యం, రమేష్, రాజు, అందరు సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సెంటర్ లైటింగ్ పనులు ,నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ ఛైర్మన్





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -19(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న సెంటర్ డివైడర్ లైటింగ్ పనులను మున్సిపల్ ఛైర్మన్ శ్రీ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు. లైటింగ్ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకుని నిమజ్జన స్థలాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా శ్రీ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాలు, తాగునీరు, భద్రతా చర్యలు తదితర ఏర్పాట్లను ముందస్తుగా చేపట్టాలని అధికారులకు సూచించారు. మరియు ప్రత్యేకంగా యువతకు ఒక విజ్ఞప్తి చేశారు నిమజ్జనం సమయంలో ఉత్సాహంతో పాటు బాధ్యత కూడా ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఇతరులకు ఇబ్బంది కలగకుండా శాంతియుతంగా ఊరేగింపు నిర్వహించాలి. చెరువులు, కాలుష్యం విషయంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ పర్యావరణహితంగా నిమజ్జనం జరుపుకోవాలి అని ఛైర్మెన్ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె జగ్జీవన్ మరియు వార్డు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొని నిమజ్జన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## లేబర్ అడ్డాలో పోలీసుల అవగాహన కార్యక్రమం





**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** మాదక ద్రవ్యాల వినియోగం, మైనర్ డ్రైవింగ్, సైబర్ నేరాలు, డ్రంక్ అండ్ డ్రైవ్, రోడ్డు ప్రమాదాల నివారణపై కామారెడ్డి లేబర్ అడ్డా వద్ద శనివారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ కళాబృందం సభ్యులు మాటలు, పాటల ద్వారా కార్మికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడకుండా వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన సమాచారం కోసం 1908 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు కాల్ చేయాలని, మహిళల రక్షణ కోసం షీ టీమ్ అందుబాటులో ఉంటుందని, అవసరమైన సందర్భాల్లో షీ టీమ్ నంబర్ 8712686094ను సంప్రదించాలని సూచించారు. దొంగతనాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్స్ రామంచ తిరుపతి, యు. శేషారావు, కానిస్టేబుల్స్ ప్రభాకర్, సాయిలు, కామారెడ్డి షీ టీమ్ పీసీ భూమయ్య పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పోలీసుల సూచనలు విన్నారూ

## క్యాసంపల్లి తండాలో గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి:** కామారెడ్డి మండలంలోని క్యాసంపల్లి తండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ రికార్డులను అధికారులు తనిఖీ చేశారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, రిజిస్టర్లు, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన వివరాలను పరిశీలించి, వాటి నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామ పరిస్థితులను పరిశీలించారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వేశారు. గ్రామంలోని పారిశుధ్యం, పరిశుభ్రత, మౌలిక వసతులు, ప్రజలకు అందుతున్న పంచాయతీ సేవలను పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై అధికారులకు, పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, గ్రామంలో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు పంచాయతీ ద్వారా అందే సేవల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాణి, ఇన్‌చార్జి ఎంపీఓ మలహరి, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గిద్ద గ్రామంలో వైద్య ఆరోగ్య శిబిరం

-- డాక్టర్ సురేష్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గిద్ద గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు రామారెడ్డి మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మొత్తం 77 మందిని పరీక్షించారు. ముఖ్యంగా 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ రక్తంలో చక్కెర పరీక్షలు నిర్వహించారు. ప్రజల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన వారికి ఆరోగ్య సూచనలు మరియు వైద్య సలహాలు అందించారు.

**కాలానుగుణ వ్యాధులపై అవగాహన...!**

ప్రస్తుతం వాతావరణ మార్పులు మరియు వర్షాకాల పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది సూచించారు. జ్వరం, దగ్గు, జలుబు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నిల్వ నీరు లేకుండా చూడడం, దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం, శుద్ధమైన నీటిని తాగడం మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు.

డా. ఎం. సురేష్ మాట్లాడుతూ..!

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు, గ్రామ వార్డు సభ్యులు, సూపర్‌వైజర్ రాజమణి, చంద్రమకళ, ఆశా కార్యకర్తలు అరుణ, పద్మ, సవిత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** పారదర్శకంగా, రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల నిర్వహణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి భారత రెడ్ క్రాస్ సొసైటీ పాలకమండలిలోని 15 స్థానాల భర్తీకి నిర్వహించనున్న ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నోటిఫికేషన్‌ను ఎన్నికల పరిశీలకులు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్. వై. గిరి, ఎన్నికల అధికారి, సహకార శాఖ సహాయ రిజిస్ట్రార్ టి. ప్రశాంత్ రెడ్డి విడుదల చేశారు. జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుల ఆదేశాల మేరకు,ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను పూర్తిగా రహస్య బ్యాలెట్ పద్ధతిలో, పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి తెలిపారు.

**ఎన్నికల షెడ్యూల్**

**నామినేషన్ ఫారాల స్వీకరణ**

స్థానిక తహశీల్దార్ కార్యాలయాలు లేదా మండల పరిషత్ కార్యాలయాల నుంచి నామినేషన్ ఫారాలను పొందవచ్చు.

**నామినేషన్ల దాఖలు**

సెప్టెంబర్ 24న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు కామారెడ్డి ఐ డి ఓ సి కలెక్టరేట్‌లోని గది నంబర్ 02లో నామినేషన్లు స్వీకరిస్తారు.

**నామినేషన్ల పరిశీలన**

సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

**నామినేషన్ల ఉపసంహరణ**

సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 1:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది.

**తుది అభ్యర్థుల జాబితా, గుర్తుల కేటాయింపు**

సెప్టెంబర్ 26న మధ్యాహ్నం 3:00 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించి, ఎన్నికల గుర్తులను కేటాయిస్తారు.

**పోలింగ్**

అక్టోబర్ 4న ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కామారెడ్డి పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ నిర్వహిస్తారు. ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి అక్టోబర్ 4న సాయంత్రం 4:00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

**అభ్యర్థులకు ముఖ్య నిబంధనలు**

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎటువంటి క్రిమినల్ నేరాలకు పాల్పడి ఉండకూడదని, క్రిమినల్ రికార్డు లేనివారై ఉండాలని అధికారులు తెలిపారు. అభ్యర్థులు ఫారమ్-2ను పూర్తిగా నింపి, ?10,000/- నాన్-రిఫండబుల్ రుసుము చెల్లించాలి. అలాగే అర్హులైన ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతిపాదకుడు, బలపరిచే వ్యక్తి సంతకాలతో నామినేషన్ దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుంది. ఓటర్లు పోలింగ్ రోజున తప్పనిసరిగా తమ ఫోటో గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని అధికారులు సూచించారు. ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలు, నిబంధనలు, సందేహాల నివృత్తి కోసం ఎన్నికల అధికారి 9989487624 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

# తిమ్మక్‌పల్లిలో వినాయక మండపాలను దర్శించుకున్న ఎస్ఐ రంజిత్



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ రంజిత్ శనివారం గ్రామంలోని పలు వినాయక మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామంలో ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎస్ఐ రంజిత్ సందర్శించారు. మండపాల వద్ద భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై వివరాలు తెలుసుకున్నారు. వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో పాటు శాంతియుతంగా నిర్వహించుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఎస్ఐ రంజిత్ సూచించారు. మండపాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉప సర్పంచ్ గౌర్రె పరమేశ్వర్, వివిధ వినాయక మండపాల కమిటీ సభ్యులు, మండపాల నాయకులు, యువత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో వినాయక ఉత్సవాలు ఘనంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# గణపయ్య సన్నిధిలో భక్తుల సందడి

**శ్రీరామ్‌నగర్ కాలనీలో ఆరో రోజు వినాయక ఉత్సవాలు..**

**ప్రత్యేక పూజలు, తీర్థప్రసాదాల పంపిణీ**



**గాంధారి, సెప్టెంబరు 19 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని శ్రీరామ్‌నగర్ కాలనీలో త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం ఆరో రోజు సందర్భంగా కాలనీవాసులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలు, పండ్లు సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. వినాయక ప్రతిమను గతేడాదితో పాటు ఈ ఏడాది కూడా హెడ్ కానిస్టేబుల్ రమేష్ దాతగా అందించారు. ఈ సందర్భంగా పోలీస్ బంతిలాల్, విలేకరి రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్‌నగర్ కాలనీ యువతీ,యువకులు, పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడిని దర్శించుకున్నారు. దీంతో కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది.

# హమారా ప్రసాద్ అరెస్ట్ పట్ల హర్షం

**ఎల్లారెడ్డిలో అంబేద్కర్ విగ్రహానికి జలాభిషేకం**



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి)** హామర్ ప్రసాద్ అరెస్ట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్లారెడ్డిలో అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నాయకులు విగ్రహానికి జలాభిషేకం చేశారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ 'కల్పిత నాయకుడు' అనే పుస్తకాన్ని రాసిన అమర ప్రసాద్ ను కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు అరెస్టు చేసి 14 రోజుల రిమాండ్ విధించిన నేపథ్యంలో అంబేద్కర్ సంఘం నాయకులు సంబరాలు చేసుకున్నారు. అంబేద్కర్ సంఘం చేసిన నిరంతర పోరాటాలు, న్యాయపరమైన చర్యల ఫలితంగా ఈ విజయం సాధ్యమైందని నాయకులు పేర్కొన్నారు.అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని, రాజ్యాంగాన్ని కించపరిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్, పట్టణ నాయకులు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తిమ్మక్‌పల్లిలో 'ఇరుముడి' మూవీ ప్రదర్శన





**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం తిమ్మక్‌పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శనివారం 'ఇరుముడి' మూవీ ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుర్రాల లక్ష్మి, ఉప సర్పంచ్ గౌర్రె పరమేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై మూవీని వీక్షించారు.
ఈ కార్యక్రమానికి అంజనీపుత్ర యువసేన సభ్యులు సహకారం అందించగా, గ్రామంలోని యువత, వివిధ సంఘాల ప్రతినిధులు తమ వంతు సహకారం అందించారు. గ్రామ ప్రజలంతా ఒకచోట చేరి ఉత్సాహంగా మూవీని వీక్షించడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. గ్రామ ప్రజలకు వినోదంతో పాటు అందరినీ ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రాల లక్ష్మి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరి సహకారంతో సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామంలో ఐక్యతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఉప సర్పంచ్ గౌర్రె పరమేశ్వర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలకు యువత, గ్రామంలోని అన్ని సంఘాలు సహకరించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంజనీపుత్ర యువసేన సభ్యులు, గ్రామ యువత, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపయ్య పూజలు

**ఎల్లారెడ్డి , సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణంతో పాటు గ్రామాల్లో గణపయ్య నవరాత్రి ఉత్సవాలు శనివారం నాటికి ఆరో రోజుకి చేరుకున్నాయి. పట్టణంలోని న్యూఅబాది కాలనీలో ఏర్పాటు చేసిన గణపయ్య విగ్రహాల వద్ద అడ్వైకేటర్ గోపాల్ రావు దంపతులతో హాజరై ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ప్రత్యేక పూజలు చేసి గణపయ్య విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ గణపయ్య వద్ద మహిళలు కోలాటం ఆడారు.



# విద్యలో రాణించేలా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలి



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -19(ప్రజా జ్యోతి )** విద్యలో రాణించాలే తమ పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆదర్శ పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ అల్తామాష్ జహంగీర్ అన్నారు. శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ..పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు బోధించే పాఠ్యాంశాలే కాకుండా ఇంటి వద్ద తమ పిల్లలకు అన్ని విషయాల్లో తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని, టీవీ, మొబైల్ ఫోన్‌కు దూరం ఉంచి చదువుపై శ్రద్ధ చూపేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, షూస్, మధ్యాహ్న భోజనం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ముఖ్యంగా మోడల్ స్కూల్ లో ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంతో పాటు ట్రిపుల్ ఐటీ, నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ లకు ఎంపికవుతున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఇంటి వద్ద చదువుకు సంబంధించిన వివరాలను తెలుసుకోవాలని, విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరవుతున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రియదర్శిని, లక్ష్మణ్ సింగ్, రాజశేఖర్, విద్యారమణ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల రంగవల్లులతో మురిసిన వీరాపూర్.. ఘనంగా మహిళల పోటీలు



**బీర్కూర్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. శ్రీ ఆర్య క్షత్రియ గణేష్ మండలి ఆధ్వర్యంలో శనివారం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహిళలకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు నిర్వహించగా, మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు వివిధ రకాల రంగులు, ఆకృతులతో అందమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. రంగురంగుల ముగ్గులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పోటీల్లో పాల్గొన్న మహిళలను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆర్య క్షత్రియ గణేష్ మండలి అధ్యక్షుడు దిలీప్ సింగ్, ఉపాధ్యక్షుడు ఖత్రి బాలాజీ, భగవాన్ సింగ్, పవర్ రాజు, ఖత్రి కిరణ్, శేఖర్, జగన్, పవన్, లాలూ జగదీష్, సునీల్, సింహాద్రి, ఆర్య క్షత్రియ యూత్ సభ్యులు, వీరాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు మండలి సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# గర్గుల్‌లో ఘనంగా అన్నదాన కార్యక్రమం

**అంబేద్కర్ యువజన సంఘం**

**ఆధ్వర్యంలో ఆరో రోజు గణపతి పూజలు**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజు గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలను కొనసాగించారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులు, గ్రామ ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్, దాత రణబోయిన నర్సింలు సహకారం అందించారు. ఆయన సహకారాన్ని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతాల దివ్య రవితేజ గౌడ్, డీసీసీ సెక్రటరీ రవితేజ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, కుల సంఘాల పెద్దలు, నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ గణపతి ఉత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గణపతి ఉత్సవాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. గ్రామంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేలా ప్రతి ఒక్కరూ ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. గణపతి ఉత్సవాల ఆరో రోజు నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఒక్కరూ ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. ఇప్పటికే ఎస్ఐఆర్ ప్రక్రియలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తితో మిగిలిన ప్రక్రియను కూడా సమర్థవంతంగా పూర్తి చేయాలని అన్నారు. బీఎల్ఓలను సమన్వయం చేసుకుంటూ, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి పెండింగ్‌లో ఉన్న నోటీసులను పరిష్కరించడంతో పాటు కొత్త అర్హులైన ఓటర్లను నమోదు చేయాలని, డూప్లికేట్ ఓట్లను గుర్తించి నిబంధనల ప్రకారం తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**22(ఏ) భూములపై ప్రత్యేక దృష్టి**

సమావేశంలో 22(ఏ) కింద ఉన్న భూముల అంశంపై విస్తృతంగా చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల వారీగా నిషేధిత జాబితాలో ఉన్న భూములు, వాటి సర్వే నంబర్లపై సమీక్షించారు. అర్హులైన పట్టా భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పరిధిలోని సర్వే నంబర్లు, వ్యవసాయ పట్టా భూములను పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 22(ఏ)కు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు, వినతులను పరిశీలించి తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక, మొరం విషయంలో ఇబ్బందులు ఉండకూడదు**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, మొరం విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు వేగంగా స్పందించాలని అన్నారు. అదేవిధంగా సాదా బైనామా విషయంలో ప్రజల నుంచి వచ్చే విన్నపాలను పరిగణనలోకి తీసుకుని, నిబంధనల మేరకు సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. చిన్నచిన్న సమస్యల కోసం ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దని స్పష్టం చేశారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా అధికారులు వ్యవహరిస్తే సహించేది లేదని, అవసరమైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

**స్థానిక రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఆదేశాలులి**

సమీక్షలో నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సమస్యలపై కూడా చర్చించారు. ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. ముఖ్యంగా తొర్లికొండ, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి సంబంధించి తలెత్తుతున్న రెవెన్యూ సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరించి, అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు మానవతా దృక్పథంతో, నిబంధనల పరిధిలో వేగంగా స్పందించాలని డా. ఆర్. భూపతి రెడ్డి సూచించారు. ప్రజలకు పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సేవలు అందించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.

## ఒంటరి మహిళల పింఛన్ల కోసం క్షేత్రస్థాయిలో విచారణ



**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్.** 19 ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఒంటరి మహిళల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు ఎంపీఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో విచారణ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గంగమని గంగారాం, పంచాయతీ కార్యదర్శి భరత్‌తో కలిసి ఎంపీఓ శ్రీనివాస్ ఒంటరి మహిళల ఇళ్లకు స్వయంగా వెళ్లి వివరాలను పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న మహిళలు నిజంగానే ఒంటరిగా జీవిస్తున్నారా? వారికి భర్త లేదా ఇతర కుటుంబ సభ్యుల సహాయం ఉందా? అనే అంశాలపై స్థానికంగా విచారణ చేపట్టారు. విచారణలో అర్హులుగా గుర్తించిన మహిళల వివరాలను పరిశీలించిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల విషయంలో మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఎంపీఓ శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అధికారులతో కలిసి క్షేత్రస్థాయి విచారణలో పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పోలీసు కమిషనర్ సాయిచైతన్య**




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** యువత మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగ చేసుకోవాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య పిలుపునిచ్చారు. శనివారం ఎన్ఎస్ ఏఐ సోల్యూషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎన్ హ్యాకథాన్ 2026– కోడ్ ఫర్ చేంజ్ కార్యక్రమంలో ఐటీ టవర్స్ లో ఉత్సాహభరితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యాకథాన్‌లో పాల్గొన్న విద్యార్థులు, యువత, టెక్నాలజీ నిపుణులతో ముచ్చటిస్తూ వారు రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సాంకేతిక పరిజ్ఞానం ఆధారిత వినూత్న ఆలోచనలు, ప్రాజెక్టులు, సమస్యల పరిష్కార విధానాలను పరిశీలించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ కీలకంగా మారుతోందని, ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు వివిధ సామాజిక సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అభివృద్ధి చేసే అవకాశం ఉందని సీపీ పేర్కొన్నారు. యువతలో ఉన్న సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సాంకేతిక నైపుణ్యాలను సరైన దిశలో వినియోగిస్తే సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. కోడ్ ఫర్ చేంజ్ వంటి కార్యక్రమాలు యువతను సాంకేతిక రంగంలో మరింత ప్రోత్సహించడంతో పాటు, సమాజానికి ఉపయోగపడే వినూత్న పరిష్కారాలను రూపొందించేందుకు వేదికగా నిలుస్తాయని అన్నారు. పోలీసింగ్ వ్యవస్థలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, డేటా విశ్లేషణ, ప్రజలకు వేగవంతమైన సేవలు అందించే దిశగా సాంకేతికతకు ప్రాధాన్యత పెరుగుతోందని పేర్కొన్నారు. యువత కేవలం సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడమే కాకుండా, దానిని ప్రజా ప్రయోజనం, సమాజ శ్రేయస్సు, దేశ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని సీపీ సూచించారు.యువత రోడ్డు భద్రత నియమావళిని తప్పనిసరిగా పాటించాలని 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వలన జిల్లా వ్యాప్తంగా 327 మంది మరణించారని అదే కోవిడ్ సమయంలో 200 మంది చనిపోయారని గుర్తు చేశారు. యువత అనుక్షణం సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని డ్రగ్స్ నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా హ్యాకథాన్‌లో పాల్గొన్న యువత, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఈవో నజీబ్, మేనేజర్ షేక్ సబ్బార్, కాకతీయ ప్రిన్సిపాల్ రజనీకాంత్, ఎన్ఎస్ ఏఐ సోల్యూషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, టెక్నాలజీ నిపుణులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## సోహం అకాడమీ సౌజన్యంతో ఆదర్శ పాఠశాల మరియు కళాశాల సిరికొండలో ప్రత్యేక రోబోటిక్స్ క్లబ్ ప్రారంభం




**సిరికొండ, ప్రజా జ్యోతి** తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల, సిరికొండలో సోహం అకాడమీ ఆధ్వర్యంలో ఈ రోజు శనివారం, 19-09-2026 నాడు 8వ, 9వ తరగతి విద్యార్థులకు రోబోటిక్స్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థుల్లో రోబోటిక్స్, సాంకేతిక విజ్ఞానం, సృజనాత్మక ఆలోచన మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో మొత్తం 106 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభ, ఆసక్తి ఆధారంగా 24 మంది విద్యార్థులను రోబోటిక్స్ క్లబ్‌కు ఎంపిక చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. రోబోటిక్స్ క్లబ్‌కు కెప్టెన్‌గా శ్రీ ఆదిత్య (9వ తరగతి), వైస్ కెప్టెన్‌గా హర్ష వర్ధన్ (8వ తరగతి) ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ సౌమిత్రి, లావణ్య మేడం, సోహం అకాడమీ టీం హెడ్ వినయ్ రెడ్డితో పాటు సోహం అకాడమీ బృంద సభ్యులు పాల్గొని విద్యార్థులకు రోబోటిక్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, ప్రాక్టికల్ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు సాంకేతిక విద్యను మరింత చేరువ చేస్తూ, వారి నైపుణ్యాలను వెలికితీసే విధంగా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన సోహం అకాడమీ యాజమాన్యానికి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## భూ కబ్జాలపై ఉన్న శ్రద్ధ విద్యపై లేదు

-మొదటిపేజీ తరువాయి

రూ.6 వేల కోట్లు లేవా అని ప్రశ్నించారు. యూనివర్సిటీల్లో ఖాళీలు ఎందుకు నింపడం లేదని నిలదీశారు. ప్రైమరీ స్కూల్స్ లో ఒకే టీచర్ అనేక తరగతులకు బోధిస్తుండడం తో నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. దీంతో ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ స్కూళ్లకు పంపి స్తున్నారన్నారు. రిటైర్డ్ సీనియర్ ఐఏఎస్ అధికారి చంపాలాల్ మాట్లాడుతూ దేశంలో 11.5 లక్షల స్కూళ్లు ఉంటే పీఎం శ్రీ స్కీం కింద 6,500 స్కూళ్లను మాత్రమే అభివృద్ధి చేస్తున్నారని, ఈ లెక్కన మొత్తం స్కూళ్లు అభివృద్ధి చేయాలంటే 350 ఏండ్లు పడుతుందన్నారు. అధికారంలో ఉన్నవారు సొంత ప్రయోజనాలు, భూకబ్జాలు వీటిపైనే కేంద్రీకరిస్తున్నారని విద్య వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ సిటీ డెవలప్మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. రామ్ మోహన్ రావు, పెన్షనర్స్ యూనియన్ నాయకులు ఎల్ శ్రీధర్ ల అధ్యక్షత జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో టీపీఎఫ్ సభ్యులు ప్రొఫెసర్ పద్మజాషా, డాక్టర్ పాలకుర్తి జగదీశ్వర్, ఎన్. రుబీనా, సృజన యాదవ్, డాక్టర్ సూరి, వాసు, ప్రసాద్ రావు, హుస్సేన్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పాఠశాలగా నలంద పాఠశాల ఎంపిక



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** బడ్జెట్ పాఠశాలల యాజమాన్య సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఏర్గట్ల మండల కేంద్రంలోని నలంద పాఠశాల ఉత్తమ పాఠశాలగా ఎంపికైంది. ఈ సందర్భంగా నిర్వహించిన పురస్కార ప్రదాన కార్యక్రమంలో శాసనమండలి సభ్యుడు ఏవీకే ప్రసాద్ చేతుల మీదుగా నలంద పాఠశాల కరస్పాండెంట్ వెంకట్‌గౌడ్ ఉత్తమ పాఠశాల పురస్కారాన్ని అందుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వివిధ రంగాల్లో అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఉత్తమ పాఠశాల పురస్కారం అందుకోవడం పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కరస్పాండెంట్ వెంకట్‌గౌడ్‌ను పలువురు అభినందించారు.

## గణపతి వద్ద హిందూ పరివార్ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అన్నదానం



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** ఏర్గట్ల మండల కేంద్రంలో హిందూ పరివార్ యూత్ ఆధ్వర్యంలో గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హిందూ పరివార్ యూత్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు, గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ పరివార్ సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆపదలో ఉన్న పేదలకు ప్రభుత్వం అండ సీఎంఆర్ చెక్కుల పంపిణీ



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 19** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో పేద, నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని 11 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.2.75 లక్షల విలువైన సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సుజాత శ్రీనివాస్ తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ, అవసరమైన సమయంలో సహాయం అందిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. "సారు.. నేను ఉన్నాను" అంటూ ప్రజలకు ధైర్యం కల్పిస్తున్న ఎమ్మెల్యే తమకు లభించడం అదృష్టంగా భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ అభినందించాలని సుజాత శ్రీనివాస్ అన్నారు. ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలపై అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ సభ్యులను సన్మానించిన గౌడ సంఘ సభ్యులు



**ముప్కాల్,ప్రజా జ్యోతి సెప్టెంబర్ 19** బాల్కొండ మండలం కేంద్రంలో నూతనంగా అధికార కాంగ్రెస్ పార్టీలో పదవులు పొందిన జిల్లా ఉపాధ్యక్షులు చాట్ల నరేష్,జిల్లా జనరల్ సెక్రెటరీ యునుస్, జిల్లా సెక్రటరీ సంజీవ్ గౌడ్, బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందరం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గడ్డం రవిలను బాల్కొండ పట్టణ గౌడ సంగం నేతృత్వంలో గౌడ సభ్యులు పడల సత్యనారాయణ గౌడ్, అంజగౌడ్,రమేష్ గౌడ్, సైదగర్ శ్రీనివాస్ గౌడ్,సాయగౌడ్ లు నూతనంగా ఎంపికైన అధికార కాంగ్రెస్ పార్టీ నేతలను ఘనంగా శాలువతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ప్రజల కోసం సేవలో ముశీదుటామని వారు ఈ కార్యక్రమంలో అన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి





**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండలం రామడుగు గ్రామంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ ॥ శే॥ కల్లెడ చిన్న గంగాధర్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పార్టీ నాయకులు అజయ్ కు ఇటీవల మాతృవియోగం కలువగా వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అటు అదే గ్రామానికి ఎసై విజయ్ కు ఇటీవల పితృవియోగం కలువగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

**డిచ్ పల్లి మండలంలో పరామర్శలు**

మండలంలోని కమలాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ కీ॥శే॥ యానంపల్లి రాజన్న కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాజన్న చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి.. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మెంట్రాజ్ పల్లి లో పర్యటించిన ఎమ్మెల్యే ఇటీవల స్థానిక సర్పంచ్ ప్రవళిక-వినోద్ గారికి మాతృవియోగం కలుగుగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉప సర్పంచ్ సురేష్ గారి నాన్నగారిని పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గుర్రపు కిషన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం ధర్మారం(బి) గ్రామంలో పర్యటించి గ్రామానికి చెందిన రావుల బ్రహ్మానందం కు ఇటీవల మాతృవియోగం కలువగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అటు అదే గ్రామానికి చెందిన కొనగం సుబ్బారావు మాతృమూర్తి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐడీసీఎంఎస్ చైర్మన్ సాయరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబర్ సింగ్, సర్పంచ్ ఫోరం రూరల్ నియోజకవర్గ అధ్యక్షులు వాసు, నాయకులు పొలసాని శ్రీనివాస్,అమృతాపూర్ గంగాధర్, రాంచందర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీనీ ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్.

మందుల నిల్వలు, సిబ్బంది హాజరు.. రోగులకు అందుతున్న సేవలపై ఆరా.



**ఎడపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ ఐఏఎస్ ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అందుతున్న ఓపీ, ఐపీ సేవల వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలోని ఫార్మసీ డిస్పెన్సింగ్ రూమ్, ప్రధాన మందుల నిల్వ కేంద్రాన్ని పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్ మందుల నిల్వలు, గడువు తేదీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గడువు ముగిసే మందులను ముందుగానే గుర్తించి, వాటి వినియోగ గడువు తేదీలను స్పష్టంగా తెలియజేయాలని ఫార్మసిస్టుకు సూచించారు. అనంతరం ఓపీ రూమ్, ఐపీ వార్డులు, ల్యాబొరేటరీ, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (దీవీఔ), వాష్‌రూమ్‌లను పరిశీలించారు. ఆపరేషన్, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేసి విధుల నిర్వహణ, హాజరు వివరాలను పరిశీలించారు.

**సిబ్బందితో ముఖాముఖి.. సేవలపై ఆరా**

పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బందితో అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడి వారి విధులపై వివరాలు తెలుసుకున్నారు. నిన్న నిర్వహించిన విధులు, సిబ్బంది చేసిన ఇంటి సందర్శనల సంఖ్య, ఏఎన్‌సీ (గర్భిణుల సంరక్షణ), పీఎన్‌సీ (ప్రసవానంతర సంరక్షణ) ఫోన్ కాల్స్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీకి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు.

**గ్రామాల ఆరోగ్య పరిస్థితిపై వివరాల సేకరణ**

పీహెచ్‌సీ పరిధిలోని మండలం, గ్రామాల ప్రొఫైల్‌తో పాటు ఆశా కార్యకర్తల పనితీరు, విధుల సమయాలు, హాజరు రిజిస్టర్ల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్‌సీడీ (అసాంక్రమిక వ్యాధులు) సేవలు, జ్వర సర్వేలో భాగంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధులు, సమయాలు, గ్రామ పంచాయతీల వారీగా చేపడుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. అలాగే ఎల్ఎంపీ (చివరి మాసిక రుతు తేదీ) వివరాలు, అర్హత కలిగిన జంటల సంఖ్య, ప్రస్తుతం పీహెచ్‌సీ పరిధిలో ఉన్న ఏఎన్‌సీ, పీఎన్‌సీ కేసుల సంఖ్యపై కూడా సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వైద్య సేవలు సమర్థవంతంగా, అందుబాటులో ఉండేలా సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.

## ప్రాజెక్టు రామడుగు నుంచి సాగునీరు విడుదల ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి





**చివరి ఆయకట్టు వరకు నీరందేలా చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**గత ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని విస్మరించాయి**



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి** రైతుల విజ్ఞప్తి మేరకు ధర్పల్లి మండలంలోని ప్రాజెక్టు రామడుగు కుడి, ఎడమ కాలువల నుంచి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు. కుడి కాలువ నుంచి 90 క్యూసెక్కులు, ఎడమ కాలువ నుంచి 30 క్యూసెక్కుల చొప్పున మొత్తం 120 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 6,100 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు కొంతమేర నీరు చేరిందని, జిల్లాలో అత్యధికంగా వరి సాగు చేస్తున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని రైతులు పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. సాగునీటి విడుదలపై ఆంక్షలు ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డితో కలిసి రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో ప్రత్యేకంగా చర్చించి రామడుగు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసేందుకు అనుమతులు పొందినట్లు భూపతి రెడ్డి తెలిపారు. మూడు దశల్లో నీటిని విడుదల చేయనున్నందున చివరి ఆయకట్టు వరకు నీరు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ల రైతులు కాలువలకు ఎక్కడా గండ్లు కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు సైతం కాలువల్లో లీకేజీలు లేకుండా పర్యవేక్షిస్తూ చివరి ఆయకట్టు వరకు నీటిని సక్రమంగా అందించాలని సూచించారు. భవిష్యత్‌లో కరువు పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ప్రతి నీటి బొట్టును జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేవుడి దయతో జిల్లాలో సరిపడా వర్షాలు కురిశాయని, ప్రస్తుతం లభిస్తున్న నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తే రైతులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే అలీసాగర్, గుత్పా ప్రాజెక్టుల నుంచి కూడా సాగునీటిని విడుదల చేసినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. రైతుల పంటలను కాపాడటమే ప్రజాప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అన్నారు.

**రైతులకు విద్యుత్ సరఫరాపై ప్రతిపక్షాలవి గాలిమాటలు**

గత ప్రభుత్వ హయాంలో రైతులకు విద్యుత్ సరఫరా అంతంతమాత్రంగానే ఉండేదని ఎమ్మెల్యే విమర్శించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పంటలను కాపాడేందుకు భారీ స్థాయిలో విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ విషయంలో ప్రతిపక్షాలు వాస్తవాలను పక్కనపెట్టి గాలిమాటలు మాట్లాడుతున్నాయని, రైతులు వాస్తవ పరిస్థితులను గమనించాలని సూచించారు.

**కరువుకు కాంగ్రెస్ కారణమని విమర్శించడం అర్థరహితం**

ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల వల్ల ఏర్పడే కరువును కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదించడం అర్థరహితమని భూపతి రెడ్డి అన్నారు. రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తమ్మడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపట్టగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దానిని నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే రాష్ట్రంలోని బీజేపీ నాయకులు రైతుల సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

**బీఆర్ఎస్‌పై ఎమ్మెల్యే విమర్శలు**

బీఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషించకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని భూపతి రెడ్డి విమర్శించారు. ప్రధాన ప్రతిపక్ష బాధ్యతలను విస్మరించి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదన్నారు. గత పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా దెబ్బతీసిన బీఆర్ఎస్ ఇప్పుడు ప్రజాప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా బీఆర్ఎస్ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న సాగునీటిని పొదుపుగా వినియోగించుకుని పంటలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మరోసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ సాయ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలసాని శ్రీనివాస్, బాలరాజు,మనోహర్ రెడ్డి,అమృతపూర్ గంగాధర్, అంబర్ సింగ్, సంజయ్ రెడ్డి, ఆనంద్, మహేందర్, కార్యకర్తలు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతినగర్లో వినాయక మండపాల వద్ద ఆధ్యాత్మిక శోభ, నిత్యాన్నదానం...

ప్రముఖులతోప్రత్యేకపూజలు..





**ప్రజా జ్యోతి,బోధన్ సెప్టెంబరు 19:** బోధన్ పట్టణంలోని 35వ వార్డు సరస్వతి నగర్ లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మిమ్స్ డిగ్రీ కళాశాల వెనుక గల శ్రీ రాజరాజేశ్వరి గణేష్ మండలి వారు చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటున్నాయి. 12 అడుగుల ఎత్తుతో ప్రతిష్టించిన ఈ గణనాథుని ఎదుట నిర్వహకులు ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు భక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పుష్పార్చన, కుంకుమార్చన వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే కాలనీవాసులు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అనంతరం గ్రామీణ ప్రాంతాలకు చెందిన భజనమండలి భక్తులతో అర్ధరాత్రి వరకు భజనలు కీర్తనలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న భక్తి కార్యక్రమాలకు వివిధ ప్రభుత్వ రంగాలకు చెందిన ముఖ్యమైన అధికారులు కూడా ఇక్కడికి విచ్చేసి వినాయకుడికి పూజలు చేసి భక్తి పారావశ్యాన్ని చాటుతున్నారు. కమిటీ నిర్వహకులు ప్రతి రోజు రాత్రి వేల గణేష్ మండపం వద్ద మండలి సభ్యులు రోజుకు ఒకరు చొప్పున అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. కాలనీకి చెందిన భక్తులు ,చిన్నారులు, మహిళలందరూ ఇక్కడికి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొంటూ గణపతి నవరాత్రుల ప్రత్యేకతను చాటుతున్నారు. బోధన్ ఆర్డీవో విజయ కుమారి సైతం నిర్వాహకుల ఆహ్వానం మేరకు శనివారం ఇక్కడికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. అన్న ప్రసాద వితరణ చేపట్టి భక్తులతో కలిసి భోజనం చేశారు. ఐదు రోజులపాటు అన్నప్రసాద వితరణ విజయవంతం అయ్యిందని దీనిని వినాయక నిమజ్జనం వరకు కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరి కొంతమంది ఆధ్యాత్మిక స్వామీజీలను కూడా ఇక్కడికి రప్పించి ప్రవచనాలు చెప్పించే ప్రయత్నం చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జన మహోత్సవం ప్రశాంత వాతావరణంలో జరపుకోవాలి...





**ప్రజా జ్యోతిబోధన్ సెప్టెంబర్ 19..** వినాయక నిమజ్జన మహోత్సవం ప్రశాంత వాతావరణంలో జరపుకోవాలని బోధన్ ఆర్డీఓ యం. విజయ కుమారి సూచించారు. రాబోయే వినాయకుల నిమర్జనం సందర్భంగా, గణేష్ రథ ఊరేగింపు బాటలలో భక్తులకు ఏర్పాటు చేస్తున్న సదుపాయాలను ఆర్డీఓ విజయకుమారి శనివారం పరిశీలించారు. అనంతరం నిమర్జనం ఘాట్ లలో కల్పిస్తున్న వసతులను సమీక్షించారు. ముందుగా రాకాసిపేట్ లోని భీముని గుట్ట సార్వాజనిక్ గణేష్ మండలి, శక్కర్ నగర్ లో రామాలయంలో ఉన్న గణణాతులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భీముని గుట్ట నుండి పసుపు వాగు వరకు, శక్కర్ నగర్ నుండి నిమజ్జనం బావి వరకు గల రూట్ మ్యాప్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బోధన్ మునిసిపల్ చైర్పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, ఏసీపీ పి. శ్రీనివాస్, బోధన్ తహశీల్దార్ పి.విఠల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ నారాయణ, రోడ్లు, భవనాల డిఈఈ,ఏఈఈ, మునిసిపల్ కమీషనర్ జాదవ్ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్, టీపీవో లు, టీజీ ఎన్పీడీసీఎల్ ఏడీఈ నగేష్ కుమార్, ఏఈఈ నాయిని కృష్ణ, ఫైర్ డిపార్ట్మెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జి దొంతమూరు-నల్లమిల్లి బీటీ రోడ్డుకు నల్లమిల్లి శంకుస్థాపన

**అరాచక వాదులనే ప్రజలు మిమ్మల్ని దూరం పెట్టారు: ఎమ్మెల్యే నల్లమిల్లి**

**తూ.గో.జిల్లా :** అవినీతి జరిగిపోయింది, అరాచకం జరిగిపోతుంది రామకృష్ణారెడ్డి, ఆయన కొడుకు ఆధ్వర్యంలో అరాచకం చేసేస్తున్నారు అని వైసిపి నేతలు మాట్లాడుతున్నారని మీరు అరాచకవాదులనే మిమ్మల్ని ప్రజలు దూరంగా పెట్టారనే సంగతి మరిచిపోయారా అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిలదీశారు. శనివారం రంగంపేట మండలం జి దొంతమూరులో రూ .2 కోట్లతో అభివృద్ధి చేసే జి దొంతమూరు-నల్లమిల్లి బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వైసిపి నాయకులు ఆధ్వర్యంలో వారి గ్రావెల్ ధన దాహానికి చుక్కమ్మ చుక్క రాయుడు కొండని బోడిగుండు చేసి రూ.2.56 కోట్లతో మనం నిర్మించిన రోడ్డు ఛిద్రం చేయడం జరిగిందని ఆరోపించారు. గ్రామ దేవతల సెంటిమెంట్ ని కూడా కాలరాసి కొండని కొల్లగొట్టేసారని ఎమ్మెల్యే విమర్శించారు. కాకినాడ రాజమండ్రి కెనాల్ రోడ్డు కూడా బ్లాక్లిస్టులో పెట్టారని దానికి నిధులు రావని చెప్పేవారని ఆయన గుర్తు చేశారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ సంక్షేమం లేదు సంక్షేమం లేదు మేము నవరత్నాలు చేశాము అని చెప్తున్నారని నవరత్నాలు చేశారో నవరత్నాల తైలం పూసారో అందరికీ తెలిసిందే అని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. కెనాల్ రోడ్డు పూర్తిగా ఫోర్ లైన్ చేసేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందని, పిపిపి మోడల్ లో ఏమైనా ఆలస్యం అవుతుందేమోనని ఇటీవల కాలంలో కేంద్ర ప్రభుత్వం హ్యామ్ కొన్ని రోడ్లు తీసుకోమనడం దానిలో ఈ రోడ్డు చేర్చితే త్వరితగతిన అవుతుందని ఆలోచనతో మంత్రితో మాట్లాడటం దానికి అంగీకరించడం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. ఏది ఏమైనా కెనాల్ రోడ్ ని వచ్చే పుష్కరాల నాటికి మొదలుపెట్టే అవకాశం ఉందని దాదాపు 750 కోట్లతో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా అనపర్తి ఏరియా ఆసుపత్రి ఈ విధంగా అభివృద్ధి చేశామో అందరికీ తెలిసిన సంగతేనని అన్నారు. అదేవిధంగా మరికొన్ని రోడ్లు కూడా నిర్మాణానికి ప్రతిపాదనలు పెట్టడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. అరాచకాల సంగతి వస్తే నా మీద 39 కేసులు, ఒక కేసులో 20 రోజులు సెంట్రల్ జైల్లో రిమాండ్ మీద ఉండటం జరిగిందని ఎమ్మెల్యే చెప్పారు. సాక్షాత్తు చంద్రబాబు నాయుడు నడుచుకుంటూ వచ్చారని ఇంతకన్నా అరాచకం ఏమిటంటే ఏడు కిలోమీటర్లు నడిచారని ఎమ్మెల్యే నల్లమిల్లి వివరించారు.ఇంకా పలు విషయాలు వెల్లడించి





ఎమ్మెల్యే నల్లమిల్లి విమర్శలు గుప్పించారు.కాగా ఏడిబి రోడ్డు నుండి పెద రాయవరం వరకు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐస్టా-2026 జాతీయస్థాయి టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం హర్షణీయం








**పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల**

**భద్రాది కొత్తగూడెం :** జాతీయస్థాయి టెన్నిస్ క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం లో కొత్వాల ఆల్ ఇండియా టెన్నిస్ టోర్నమెంట్‌ను పాల్వంచ పట్టణంలో నిర్వహించడం హర్షణీయమని పాల్వంచ సొసైటీ ఛైర్మన్, డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ 8వ డివిజన్ శ్రీనివాసకాలనిలో శ్యామలా గోపాలన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి పోటీలు ప్రారంభమయ్యాయి. రెండవరోజు పోటీల సందర్భంగా శనివారం కొత్వాల పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులతో కలిసి టెన్నిస్ క్రీడను తిలకించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ జాతీయస్థాయి లో టెన్నిస్ క్రీడలు పాల్వంచలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ టోర్నమెంట్లో 80-85 సంవత్సరాల వయస్సు మీరినవారు కూడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనడం విశేషమన్నారు. క్రీడాకారులు ప్రతిభ కనపరిచి పాల్వంచకు మంచి పేరు తీసుకురావాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై. వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్నగౌడ్, కందుకూరి రాము, బూసి శ్రీను, వాసు, అజిత్ , తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్లతో లక్ష్మీ గణపతికి కనువిందైన అలంకరణ







**ఇల్లందు :** రూ.2.40 లక్షల నోట్లతో ప్రత్యేక శోభ.. మద్రాస్ తండాలో భక్తులను ఆకట్టుకుంటున్న లక్ష్మీ గణపతి టేకులపల్లి, సెప్టెంబర్ 19: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా టేకులపల్లి మండలం మద్రాస్ తండా గ్రామంలో లక్ష్మీ గణపతికి నిర్వహించిన ప్రత్యేక అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. సేవాలాల్ సేన వినోద్ నాయక్, స్టార్ బాయ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుడికి వినూత్న రీతిలో అలంకరణ చేపట్టారు.వినాయకుడి విగ్రహాన్ని కరెన్సీ నోట్లతో అత్యంత ఆకర్షణీయంగా అలంకరించి భక్తులకు కనువిందు చేశారు. ఈ ప్రత్యేక అలంకరణ కోసం సుమారు రూ.2 లక్షల 40 వేల విలువైన కరెన్సీ నోట్లను వినియోగించినట్లు నిర్వాహకులు తెలిపారు. లక్ష్మీదేవి అనుగ్రహానికి ప్రతీకగా భావించే విధంగా గణపతికి చేసిన ఈ అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులను ఆకట్టుకుంటున్న ప్రత్యేక అలంకరణ : మద్రాస్ తండాలో ఏర్పాటు చేసిన లక్ష్మీ గణపతిని దర్శించుకునేందుకు గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. కరెన్సీ నోట్లతో అలంకరించిన గణపతిని చూసి భక్తులు ప్రత్యేకంగా ఆకర్షితులవుతున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నారు. వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు స్టార్ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులు చేస్తున్న ఏర్పాట్లపై గ్రామస్తులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తున్నారు. వినూత్న ఆలోచనతో లక్ష్మీ గణపతికి ప్రత్యేక అలంకరణ చేపట్టి భక్తులను ఆకట్టుకుంటున్న స్టార్ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు.

## ఆదిదేవుడు గణేషుని దీవెనలే మనందరికి మార్గదర్శకం

**- డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.**

**భద్రాది కొత్తగూడెం :** పాల్వంచలో శనివారం పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల శుక్రవారం రాత్రి జరిగిన లక్ష్మీగణపతి అవతారంలో 1.50 కోట్ల కరెన్సీ నోట్ల అలంకరణను సందర్శించిన కొత్వాల దంపతులు ఆదిదేవుడు గణేషుని దీవెనలే సకల మానవాళికి మార్గదర్శకం అని డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పాల్వంచలోని పలు ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల, పాతపాల్వంచ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవిలు పాల్గొన్నారు. పట్టణం లోని రజక వీధిలో, అయ్యప్పనగర్, సబ్‌స్టేషన్ ఏరియా, బొల్లోరిగూడెం, రాంనగర్ ప్రాంతాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.1.50 కోట్ల రూ॥ల తో అలంకరించిన లక్ష్మీ గణపతి అవతారాన్ని సందర్శించిన కొత్వాల పాల్వంచ బాపూజీనగర్‌లో కాపుసంఘం ఆధ్వర్యంలో, హస్కూల్ రోడ్‌లో ఏకదంత ఆధ్వర్యంలో 1.50 కోట్ల రూ॥ కరెన్సీతో అలంకరించిన మండపాలను శుక్రవారం రాత్రి కొత్వాల దంపతులు సందర్శించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ గణేషుని పూజిస్తే, సకల శుభాలు జరగతాయని ఆశించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య , కొండం వెంకన్నగౌడ్, చింతా నాగరాజు, మిరియాల కమలాకర్, అన్వర్, సురేష్, బెతంశెట్టి విజయ్, వెంకట్, బబ్లూ, పిలక రమేష్, బూసి శ్రీను, శంకర్ రావు, శోభన్ బాబు , తదితరులు పాల్గొన్నారు.





# నిజాం చక్కర కర్మాగారాన్ని పునరుద్ధరించాలి...



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 19..** బోధన్ పట్టణంలోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ గేటు ఎదుట కార్మిక సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు నాగుల రవిశంకర్ గౌడ్, ఉపేందర్, ఎంఐఎం కౌన్సిలర్లు రఫీక్, సమీర్, ఆప్ జునైద్ లు మాట్లాడుతూ 11 సంవత్సరాల నుంచి నిజాం షుగర్ ఫ్యాక్టరీ లే ఆఫ్ లో పెట్టారని, ఈ షుగర్ ఫ్యాక్టరీ కార్మికులకు రావలసిన వేతన బకాయిలు ఇప్పించి నిజాం షుగర్స్ ఫాక్టరీని పునరుద్ధరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే తెరిపిస్తామని ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిన రాహూల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎంఐఎం ఎమ్మెల్యే బాలాల కు, అసెంబ్లీలో నిన్న మాట్లాడిన పార్టీ ఒవైసీ లకు కార్మికుల తరుపున ధన్యవాదములు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ నేటి వరకు సమస్య పరిష్కరించబడలేదన్నారు. ప్రదాన ప్రతి పక్షం కనీసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రశ్నించకపోవడం దారణమన్నారు. ఈ సమస్య పైన స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తక్షణమే స్పందించి నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికుల వేతన బకాయిలు ఇప్పించి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఓపెన్ చెయ్యాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కలిసి వచ్చే పార్టీలతో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్బంగా ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాజ్, కౌన్సిలర్స్ అందరికి కార్మికులు మీకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రములో కార్మిక సంఘాల నాయకులు ఉపేందర్, నాగుల రవిశంకర్ గౌడ్, బాలకృష్ణ, ఈరవేణి సత్యనారాయణ, ఎంఐఎం కౌన్సిలర్లు రఫీక్ సమీర్, కార్మికులు రాంబాబు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లి :రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

**నిజాయితీ చాటుకున్న 108 సిబ్బంది..**




**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 19.** ఎడపల్లి మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది




స్థానికుల కథనం ప్రకారం ...ఎడపల్లి మండలం మంగల్ పాడు గ్రామానికి చెందిన భూమవ్వ కొత్త బస్టాండ్ ప్రాంతంలో నడుచుకుంటూ వెళ్తుండగా అతివేగంగా వచ్చిన బైక్ ఢీకొట్టడంతో వృద్ధురాలు తీవ్రంగా గాయపడింది . అక్కడే ఉన్న ఎడపల్లి 108 సిబ్బంది ఈఎంటి లక్ష్మణ్ పైలెట్ నరేష్ ప్రమాదాన్ని గమనించి భూమవ్వ కుప్రథమ చికిత్స చేసి నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు భూమవ్వ వద్ద లభించిన బంగారు మంగళసూత్రం మరియు డబ్బులు మరియు ఫోన్ అతని కుమారుడు గంగాధర్ కు అప్పగించి నిజాయితీ చాటుకున్నారు

# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు పోలూరి రాము కళాబృందం కళా జాతర.

**భద్రాది కొత్తగూడెం :** కొత్తగూడెం మరియు పాల్వంచ నవభారత్ సెంటర్ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ సహకారంతో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కొత్తగూడెంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లేబర్ అడ్డా మరియు పాల్వంచ నవభారత్ సెంటర్ ప్రాంతాల్లో పోలూరి రాము జానపద కళాబృందం ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆటపాటల ద్వారా హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది, హెచ్ఐవీ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లైంగిక వ్యాధుల లక్షణాలు మరియు వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే 1097 టోల్‌ఫ్రీ నంబర్, ఞ= స్కానర్ మరియు ూవశ్రీట =అంని ాూంంవంంఎవత్ వంటి హెచ్ఐవీ సంబంధిత సేవల గురించి ప్రజలకు వివరించారు. అనుమానం ఉన్న వారు సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్ గారు పర్యవేక్షించారు. కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ లింగస్వామి గారు, ూవఝబతీవ చీ+ూ ప్రాజెక్ట్ మేనేజర్ పి. నాగేంద్రబాబు గారు, ూ=ఔం బిందు, స్రవంతితో రాజ్యలక్ష్మి రజితపాటు కళాబృందం సభ్యులు రాంబాబు, గురవయ్య, పృథ్వి, ఉపేందర్, అమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ఉన్న అపోహలను తొలగించి, హెచ్ఐవీ నివారణ, ముందస్తు పరీక్షలు మరియు ఆరోగ్య సేవల వినియోగంపై అవగాహన కల్పించారు.

# బిజినెస్

## పోర్షే కంపెనీలో 4 వేలకు పైగా ఉద్యోగాల కోత!




**ఇంటర్నెట్ డెస్క్:** జర్మనీకి చెందిన ప్రముఖ కార్ల తయారీ సంస్థ ఫోక్స్‌వ్యాగన్ మరోసారి ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. తన అనుబంధ పోర్షేలో భారీగా లేఆఫ్స్ ప్రకటించనుంది. దాదాపు 4 వేలకు పైగా ఉద్యోగులకు ఉద్వాసన పలకనున్నట్లు జర్మనీకి చెందిన ఓ వార్తాపత్రిక వెల్లడించింది. ఆర్థిక పరమైన సమస్యలే ఇందుకు కారణంగా తెలుస్తోంది. పోర్షేలో సుమారు 4,100 మంది ఉద్యోగులను తొలగించాలని ఫోక్స్‌వ్యాగన్ సూపర్‌వైజరీ బోర్డు ప్రతిపాదించినట్లు సమాచారం. దాదాపు 803.8 మిలియన్ డాలర్ల (సుమారు రూ.7,715.81 కోట్లు) ఆర్థిక లోటును అధిగమించేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సదరు పత్రిక పేర్కొంది. అయితే, జులై నెలలో కంపెనీ మేనేజ్‌మెంట్ ఇప్పటికే ప్రతిపాదించిన 9 వేల ఉద్యోగాల కోతలకు ఇవి అదనం అని తెలిపింది. చైనాలో కార్ల విక్రయాలు క్షీణించడం, ఎలక్ట్రిక్ వాహనాల వ్యూహంలో మార్పులు రావడంతో పోర్షే కంపెనీ ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఫోక్స్‌వ్యాగన్ గ్రూప్ తమ వార్షిక లాభాల అంచనాలను కూడా గణనీయంగా తగ్గించుకోవడం గమనార్హం.

## ఆ పదవి నుంచి మంత్రిని తొలగించండి: ఆర్బీఐ




ఇంటర్నెట్ డెస్క్: మహారాష్ట్ర మంత్రి బాబాసాహెబ్ పాటిల్‌తోపాటు మరో ఏడుగురిని లాతూర్ డీసీసీ బ్యాంక్ డైరెక్టర్ల పదవుల నుంచి తొలగించాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆదేశాలు జారీ చేసింది. పదేళ్ల పదవీకాల పరిమితిని మించిన నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకుంది. బాబాసాహెబ్ పాటిల్.. ఉప ముఖ్యమంత్రి సునేత్ర పవార్ నాయకత్వంలోని ఎన్సీపీకి చెందిన నేత. బ్యాంకు సభ్యుడు సతీశ్ జాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై బాంబే హైకోర్టు ఔరంగాబాద్ బెంచ్ జారీ చేసిన ఆదేశాల మేరకు ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల డైరెక్టర్ల పదవీకాలం గరిష్ఠంగా పదేళ్లు ఉంటుంది. ఈ ఏడాది మేలో సతీశ్ జాదవ్ ఇదే అంశాన్ని లేవనెత్తి.. లాతూర్ డీసీసీ బ్యాంక్‌కు చెందిన ఎనిమిది మంది డైరెక్టర్లను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ ఆర్బీఐ చీఫ్ జనరల్ మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే.. ఆర్బీఐ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో.. జూన్‌లో బాంబే హైకోర్టును ఆశ్రయించారు. ఆరు వారాల్లోగా దీనిపై చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆగస్టు 3న ఆదేశించడంతో.. ఆర్బీఐ ఈమేరకు చర్యలు తీసుకుంది.

# తెలుగు ప్రజల పెట్టుబడులు.. రూ.2.95 లక్షల కోట్లు!

తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు పెట్టుబడులపై అవగాహన బాగా పెరుగుతోంది. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్, సిప్‌ల వైపు చాలామంది ఆసక్తి చూపిస్తున్నారు. దీనికి తాజాగా విడుదలైన అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా గణాంకాలే ఉదాహరణగా నిలుస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు కలిపి దాదాపు రూ.2.95 లక్షల కోట్ల మ్యూచువల్ ఫండ్ ఆస్తులను కలిగి ఉన్నాయి.



**మ్యూచువల్ ఫండ్స్**

జులై 2026 నాటికి తెలంగాణ రాష్ట్రంలోని మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల విలువ రూ.2.12 లక్షల కోట్లకు చేరుకుంది. గత సంవత్సరం జులైతో పోలిస్తే ఇది దాదాపు 19 శాతం ఎక్కువ. దీంతో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఈ రాష్ట్రం 8వ స్థానంలో ఉంది. తెలంగాణలో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులకు హైదరాబాద్ ప్రధాన కేంద్రంగా ఉంది. రాష్ట్రంలోని మొత్తం మ్యూచువల్ ఫండ్ ఆస్తుల్లో దాదాపు 87 శాతం హైదరాబాద్ నుంచే వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు పెరుగుతున్నాయి. జులై 2026 నాటికి రాష్ట్రంలో మ్యూచువల్ ఫండ్ ఖాతా రూ.82,409 కోట్లకు చేరింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 23 శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాలు మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల్లో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. విశాఖపట్నంలో సుమారు రూ.16,614 కోట్ల ఖాతా ఉండగా, విజయవాడలో రూ.8,337 కోట్ల ఖాతా ఉంది. దీన్నిబట్టి చూస్తే.. పెట్టుబడుల సంస్కృతి ఒక్క నగరానికే పరిమితం కాకుండా, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరిస్తోందని తెలుస్తోంది. రెండు రాష్ట్రాల్లోనూ సిప్‌లకు కూడా ఆదరణ పెరుగుతోంది. సిప్ అంటే ఒకేసారి పెద్ద మొత్తంలో డబ్బు పెట్టకుండా, ప్రతి నెలా మనకు సాధ్యమైనంత మొత్తాన్ని క్రమం తప్పకుండా మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి చేయడం. తెలంగాణలో సిప్‌ల ద్వారా సుమారు రూ.47,975 కోట్ల పెట్టుబడులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఈ మొత్తం రూ.26,820 కోట్లు అని తెలుస్తోంది. అంటే ప్రజలు మార్కెట్ పరిస్థితులను ప్రతిరోజూ గమనించి పెట్టుబడులు పెట్టడం కంటే, క్రమంగా.. దీర్ఘకాలికంగా పెట్టుబడి చేయడానికి ఆసక్తి చూపుతున్నారని స్పష్టమవుతోంది. ఇక పెట్టుబడిదారుల్లో మహిళలు కూడా భాగస్వాములవుతున్నారు. తెలంగాణలో ఉన్న ప్రత్యేక పెట్టుబడిదారుల్లో సుమారు 24.42 శాతం మహిళలు కాగా, ఆంధ్రప్రదేశ్‌లో ఈ సంఖ్య 23.60 శాతంగా ఉంది. అంటే మహిళలు కూడా తమ పొదుపులను పెట్టుబడులుగా మార్చుకోవడంపై ఆసక్తి చూపిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కూడా ఈ పెట్టుబడుల పెరుగుదలకు ఒక ముఖ్యమైన కారణంగా కనిపిస్తోంది. 2025-26లో తెలంగాణ జీడీపీ సుమారు రూ.17.82 లక్షల కోట్లు, ఆంధ్రప్రదేశ్ జీడీపీ సుమారు రూ.17.62 లక్షల కోట్లుగా ఉంది. ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్న కొద్దీ.. ప్రజల ఆదాయాలు, పొదుపులు, పెట్టుబడులపై అవగాహన కూడా పెరిగే అవకాశం ఉంటుంది. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో మ్యూచువల్ ఫండ్స్‌పై ప్రజల ఆసక్తి క్రమంగా పెరుగుతోందని స్పష్టంగా అర్థమైపోతోంది.

## మరోసారి బ్యాంకుల దేశవ్యాప్త సమ్మె.. ఖాతాదారులకు ఎస్‌బీఐ కీలక అలర్ట్!




ఇంటర్నెట్ డెస్క్: బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు యూనియన్లు మరోసారి దేశవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ ఖాతాదారులకు కీలక అడ్వైజరీ జారీ చేసింది. సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల పాటు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మె ప్రతిపాదన విషయాన్ని గుర్తు చేసిన ఎస్‌బీఐ.. ఖాతాదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. సమ్మె కాలంలో అత్యవసర బ్యాంకింగ్ సేవలను అందించేందుకు తాము అన్ని విధాలా ప్రయత్నిస్తున్నామని తెలిపింది. నగదు అవసరాల కోసం ఏటీఎంలు, డిపాజిట్ వెండింగ్ మెషిన్లను వినియోగించుకోవాలని ఖాతాదారులకు సూచించింది. ప్రత్యామ్నాయంగా తమ కస్టమర్ సర్వీస్ పాయింట్లనూ వినియోగించుకోవాలని తెలిపింది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, ఇతర డిజిటల్ వేదికలు యథావిధిగా అందుబాటులో ఉంటాయని తెలిపింది. వినియోగదారులకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నట్లు పేర్కొంది. వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్ విధానం అమలు సహా పలు డిమాండ్లపై యూఎఫ్‌బీయూ ఈ నెల 11న సమ్మె చేపట్టిన విషయం తెలిసిందే. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగుల సమ్మెతో బ్యాంకు కార్యకలాపాలు దేశ వ్యాప్తంగా స్తంభించాయి. అయితే, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకపోతే సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మరోసారి సమ్మె చేస్తామని గతంలోనే హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే 28 నుంచి మరోసారి ఉద్యోగులు సమ్మెకు సన్నద్ధమవుతున్నారు. అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామంటూ ఇప్పటికే బ్యాంకు యూనియన్లు ప్రకటించాయి.

# స్పోర్ట్స్

## కోహ్లీ, రోహిత్ కాదు.. భారత జట్టులో

భారత క్రికెటర్లలో ఎవరికి బౌలింగ్ చేయడం కష్టం? అని అడగ్గానే.. [illegible] టక్కున చెప్పేస్తారు [illegible] ప్యాట్ కమిన్స్ మాత్రం వీరిద్దరు కాదం[illegible]. ఇటీవల కమిన్స్ మాట్లాడుతూ తనకు సవాల్ విసిరిన భారత క్రికెటర్ పేరును ఇటీవల వెల్లడించాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో పలుదేశాల నుంచి సవాల్ విసిరిన ఆటగాళ్ల గురించి చెప్పిన ఆసీస్ సారథి.. టీమిండియాతో మ్యాచుల్లో విరాట్, హిట్‌మ్యాన్ కాకుండా తనను ఛతేశ్వర్ పుజారా ఎక్కువగా ఇబ్బంది పెట్టాడని తెలిపాడు. భారత క్రికెట్‌లో దిగ్గజ ఆటగాళ్లు చాలామందే ఉన్నారు. వరల్డ్ క్లాస్ బ్యాటింగ్ విన్యాసాలతో మేటి బౌలర్లను గడగడ వణికించిన వారికి కొదవలేదు. అయితే.. వీరిలో టన్నుల కొద్ది పరుగులు సాధించిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అందరికంటే కాస్త ముందు వరసలో ఉంటారనుకుంటాం. ఎందరో బౌలర్లపై పైచేయి సాధించిన ఈ ఇద్దరు తనను అంతగా ఇబ్బంది పెట్టలేదని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ అంటున్నాడు. భారత్ విషయానికొస్తే.. తనను అత్యంత కష్టపెట్టింది మాత్రం ఛతేశ్వర్ పుజారా అని కమిన్స్ అన్నాడు.



తాజాగా ప్రైమ్ వీడియో స్పోర్ట్స్ అంజ్‌లో మాట్లాడిన ప్యాటీ .. పుజారా పట్టుదల, అంకితభావం అమోఘమని, అందుకే అతడిని ఔట్ చేయడం కష్టంగా తోచేదని పేర్కొన్నాడు. టీమిండియాలో పుజారాను ఔట్ చేయడం చాలా కష్టం. అతడు నా వ్యూహాలను చిత్తు చేసేవాడు. అతడు అనుకుంటే సంతోషంగా 100 డాట్ బాల్స్ ఆడేవాడు. అంతేతప్ప ప్రత్యర్థి బౌలర్లకు ఒక్క అవకాశం కూడా ఇచ్చేవాడు కాదు అని కమిన్స్ వెల్లడించాడు.

**కుక్, డివిలియర్స్..**

అలానే వివిధ దేశాల జట్లలో తనకు సవాల్ విసిరిన, తాను ఫిదా అయిన క్రికెటర్ల పేర్లను ఆసీస్ కెప్టెన్ ఈ వీడియోలో చెప్పాడు. మూడు ఫార్మాట్ల కెరీర్లో బ్రెండన్ మెక్‌కల్లమ్(న్యూజిలాండ్), తిలకరత్నే దిల్షాన్ (శ్రీలంక), అలెస్టర్ కుక్(ఇంగ్లండ్), ఏబీ డివిలియర్స్(దక్షిణాఫ్రికా), క్రిస్ గేల్ (వెస్టిండీస్)లు తనను ఇబ్బంది పెట్టారని కమిన్స్ వివరించాడు. ఇక పాకిస్థాన్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ఓవర్లో ఆఖరి బంతికి తాను క్లీన్‌బౌల్డ్ అవ్వడం తనకింకా గుర్తుందని కమిన్స్ అన్నాడు. అక్టోబర్ 9న దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడీ వెటరన్ పేసర్.


## భారత్, శ్రీలంకకు షాకిస్తూ.. టీ20ల్లో అగ్రస్థానానికి ఇంగ్లండ్..!




అంతర్జాతీయ పురుషుల టీ20ల్లో ఇంగ్లండ్ జోరు కొనసాగుతోంది. స్వదేశంలో భారత్‌ను వైట్‌వాష్ చేసిన ఇంగ్లండ్.. ఇప్పుడు శ్రీలంకను క్లీన్‌స్వీప్ చేసి ఐసీసీ నంబర్ 1 ర్యాంక్ పట్టేసింది. రెండు రోజుల క్రితం రెండో స్థానంలో ఉన్న హ్యారీబ్రూక్ సేన మూడో టీ20లో అద్భుత విజయంతో టీమిండియాను వెనక్కి నెట్టింది. 1,1021 పాయింట్లు, 269 రేటింగ్స్‌తో అగ్రస్థానానికి ఎగబాకింది ఇంగ్లండ్. స్వదేశంలో పంజా విసురుతున్న ఇంగ్లండ్ పురుషుల టీ20 టీమ్ ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపింది. ఈమధ్యే సొంతగడ్డపై ఐదు టీ20ల సిరీస్‌లో భారత జట్టును వైట్‌వాష్ చేసిన హ్యారీ బ్రూక్ సేన.. ఈసారి శ్రీలంక పని పట్టింది. మూడు టీ20ల సిరీస్‌లో లంకను చిత్తు చిత్తుగా ఓడించిన ఇంగ్లండ్ నంబర్ 1 ర్యాంకు కైవసం చేసుకుంది. శనివారం జరిగిన మూడో టీ20లో 8 వికెట్ల తేడాతో గెలుపొంది సిరీస్‌ను 3-0తో దక్కించుకున్న ఇంగ్లండ్.. భారత్‌ను రెండో స్థానానికి నెట్టేసింది. ప్రస్తుతం 269 రేటింగ్స్‌తో టీ20 ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ అగ్రస్థానంలో నిలవగా.. భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు వరసగా రెండు, మూడు, నాలుగు, ఐదో ర్యాంకులో కొనసాగుతున్నాయి.

## బీసీసీఐ కీలక నిర్ణయం.. 31 ఏళ్ల తర్వాత స్పెషల్ మ్యాచ్?

భారత క్రికెట్ నియంత్రణ మండలి తన 100 ఏళ్ల ఘనమైన ప్రయాణాన్ని అత్యంత వైభవంగా సెల్‌బ్రేట్ చేసుకోవడానికి సమాయత్తమవుతోంది. ఈ శతాబ్ది ఉత్సవాలను క్రికెట్ చరిత్రలోనే చిరస్మరణీయంగా మార్చేందుకు ఒక ప్రత్యేక మ్యాచ్‌ను నిర్వహించేందుకు బీసీసీఐ ప్రణాళికలు రచిస్తోంది. ఈ ఉత్సవాల సందర్భంగా 'ఇండియా ఎలెవన్ వర్సెస్ రెస్ట్ ఆఫ్ ది వరల్డ్ ఎలెవన్' మధ్య ఒక చారిత్రక మ్యాచ్ జరగనున్నట్లు 'ఆనందబజార్ పత్రిక' తన కథనంలో పేర్కొంది. ఇది గనుక కార్యరూపం దాల్చితే భారత క్రికెట్ దిగ్గజాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల అగ్రశ్రేణి ఆటగాళ్లను ఒకే మైదానంలో చూసే అరుదైన అవకాశం అభిమానులకు దక్కుతుంది. ఈ శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు బీసీసీఐ ఏజీఎం ఇప్పటికే ఆమోదం తెలిపింది. కేవలం ఒక మ్యాచ్ మాత్రమే కాకుండా, గత వంద ఏళ్లలో భారత క్రికెట్ ప్రస్థానాన్ని మరియు ప్రపంచ క్రికెట్‌లో భారత్ సాధించిన విజయాలను ప్రతిబింబించేలా పలు విశేష క్రీడా కార్యక్రమాలను సైతం బీసీసీఐ నిర్వహించనుంది. భారత జట్టు 'రెస్ట్ ఆఫ్ ది వరల్డ్ ఎలెవన్'తో తలపడటం ఇది మొదటిసారేమీ కాదు. గతంలో 1994-95 సీజన్‌లో ఈ రెండు జట్ల మధ్య పరిమిత ఓవర్ల ప్రదర్శన (ఎగ్జిబిషన్) మ్యాచ్‌లు జరిగాయి. వీటిలో మొదటి మ్యాచ్ 1994 జూన్ 1న కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో 45 ఓవర్ల డే-నైట్ మ్యాచ్‌గా జరిగింది. ఆ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇండియా ఎలెవన్ 45 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 263 పరుగుల భారీ స్కోరు సాధించింది. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ (151) అద్భుత



సెంచరీతో విరుచుకుపడగా, వినోద్ కాంబ్లీ (45) కూడా రాణించాడు. అనంతరం 264 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన 'రెస్ట్ ఆఫ్ ది వరల్డ్' నిర్ణీత 45 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 198 పరుగులకే పరిమితమైంది. ఆ తర్వాత రెండో మ్యాచ్ 1995 మార్చి 24న కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగింది. ఈ మ్యాచ్‌లో కూడా భారత్ 5 వికెట్ల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఇప్పటివరకు ఈ రెండు జట్ల మధ్య జరిగిన చివరి మ్యాచ్ ఇదే. ఇప్పుడు మళ్లీ దాదాపు 31 ఏళ్ల తర్వాత ఇరు జట్లు ముఖాముఖి తలపడటానికి సిద్ధమవుతుండటం విశేషం.



## నాని 'ది ప్యారడైజ్' సినిమాలో 'పొడుస్తున్న పొద్దుమీద'?

నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ మాస్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్'. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను క్రియేట్ చేయగా, తాజాగా మ్యూజికల్ ఫీస్ట్‌కు సంబంధించిన ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతంలో రాబోతున్న పాటల జాబితా నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తెలంగాణ ఉద్యమ గీతంగా కోట్లాది మంది ప్రజల హృదయాలను హత్తుకున్న ప్రసిద్ధ ప్రజా యుద్ధ నౌక గద్దర్ అమూల్యమైన గీతం 'పొడుస్తున్న పొద్దుమీద నడుస్తున్న కాలమా...' పాటను ఈ సినిమాలో ఉపయోగిస్తున్నట్లు ఇన్‌సైడ్ టాక్ గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే 'ఆయా షేర్', 'ఏష నాగుల' పాటలతో పాటు ఈ ఐకానిక్ ఫోక్ సాంగ్ కూడా సినిమాలో చోటు చేసుకుంటే, థియేటర్లలో ప్రేక్షకుల ఊపు చూసి థియేటర్లు ఊగిపోవడం ఖాయమని సినీ వర్గాలు అంటున్నాయి. అనిరుధ్ మ్యూజిక్, శ్రీకాంత్ ఓదెల టేకింగ్, నాని మాస్ పెర్ఫార్మెన్స్‌కు తోడు ఈ ఫోక్ సాంగ్ తాలుక వైబ్స్ తోడైతే సిల్వర్ స్క్రీన్ మీద రికార్డులు తిరగరాయడం పక్కా అని అభిమానులు అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై చిత్రయూనిట్ ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఇవి కేవలం రుమర్స్ అని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## రా అండ్ రస్టిక్‌గా ఆశిష్ గాంధీ 'డానీ'.. అంచనాలు పెంచుతున్న ఫస్ట్ స్ట్రైక్ గ్లింప్స్!




టాలీవుడ్ ప్రేక్షకులను ఎంతగానో అలరించేందుకు మరో రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సిద్ధమవుతోంది. ఆశిష్ గాంధీ హీరోగా, కళ్యాణ్‌జీ గోగణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ 'డానీ'. రిజ్వాన్ ఎంటర్‌టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ బ్యానర్లపై రిజ్వాన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించిన 'ఫస్ట్ స్ట్రైక్' టీజర్ తాజాగా విడుదల కాగా, సినిమాపై అంచనాలు ఒక్కసారిగా తారాస్థాయికి చేరాయి. టీజర్ ఆరంభంలోనే "నువ్వు బీచ్‌కి ఎప్పుడూ ఒంటరిగా వస్తావా?" అని హీరోయిన్ అడిగే ప్రశ్నకు, హీరో చెప్పే బోల్డ్ ఆన్సర్ యూత్ ఆడియెన్స్‌ను ఇన్‌స్టంట్‌గా కనెక్ట్ చేసేలా ఉంది. రొమాంటిక్ క్రైమ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రంలో కేవలం రొమాన్స్ మాత్రమే కాకుండా, థ్రిల్ గొలిపే యాక్షన్ సన్నివేశాలకు కూడా పెద్ద పీట వేసినట్లు స్పష్టమవుతోంది. బీచ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చే విజువల్స్, నటీనటుల గ్లామర్ అప్పీల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఇప్పటికే దర్శకుడు కళ్యాణ్‌జీ గోగణ, హీరో ఆశిష్ గాంధీ కాంబినేషన్‌లో వచ్చిన 'నాటకం', 'కళింగ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించాయి. ఈ సక్సెస్‌ఫుల్ కాంబినేషన్ హ్యాట్రిక్ కొట్టడానికి 'డానీ'తో వస్తుండటంతో సినీ వర్గాల్లోనూ మంచి బజ్ ఏర్పడింది. ఈ చిత్రంలో సేజల్ గుప్తా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టెక్నికల్ పరంగా కూడా 'డానీ' ఫస్ట్ స్ట్రైక్ అత్యున్నత ప్రమాణాలతో నిలిచింది. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ చాలా రిచ్‌గా, కలర్ ఫుల్‌గా ఉంది. ఇక మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విజువల్స్‌ను మరింత ఎలివేట్ చేసేలా బీజీఎం అదరగొట్టింది. ఖుషి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి మణికాంత్ ఎడిటర్‌గా, రామ్ సుంకర, కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రాఫర్లుగా వర్క్ చేస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని ఆసక్తికరమైన అప్‌డేట్స్‌ను మేకర్స్ విడుదల చేయనున్నారు. అన్ని కార్యక్రమాలను పూర్తి చేసి అక్టోబర్ నెలలో ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలోకి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. రా అండ్ రస్టిక్ ఎలిమెంట్స్‌తో రాబోతున్న ఈ 'డానీ' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి!




## విజయ్ వారసుడి అరంగేట్రం.. 'సిగ్మా' ట్రైలర్‌తో అదరగొట్టిన జేసన్ సంజయ్, సందీప్ కిషన్!

తమిళనాడు సీఎం స్టార్ హీరో దళపతి విజయ్ వారసుడిగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్న జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించిన అధికారిక ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ట్రైలర్ చూస్తే.. ఇది పూర్తిగా గ్యాంబ్లింగ్, డ్రగ్స్ మరియు ఒక మనీ హైస్ట్ నేపథ్యంలో సాగే రంగుల ప్రపంచం చుట్టూ తిరిగే పర్ఫెక్ట్ యాక్షన్ డ్రామాగా రూపొందినట్లు స్పష్టమవుతోంది. ఇందులో సందీప్ కిషన్ ఒక వైవిధ్యమైన రేడియో జాకీ పాత్రలో కనిపిస్తూనే, మరోవైపు అండర్ వరల్డ్ డాన్‌గా చెలరేగుతున్న సంపత్ రాజ్ సామ్రాజ్యాన్ని దెబ్బకొట్టే సాహసోపేతమైన మిషన్‌లో కనిపించడం విశేషం. ట్రైలర్ అంతటా కనిపిస్తున్న విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్‌లు మరియు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేస్తున్నాయి. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, సంపత్ రాజ్, శివ్ పండిట్, ప్రముఖ కొరియోగ్రాఫర్-నటుడు రాజు సుందరం తదితరులు కీలక పాత్రల్లో తమ నటనతో మెప్పించనున్నారు. ప్రఖ్యాత నిర్మాణ సంస్థ 'లైకా ప్రొడక్షన్స్' పతాకంపై సుభాస్కరన్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. థమన్ అందిస్తున్న బాణీలు, నేపథ్య సంగీతం ట్రైలర్‌కు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. మొత్తానికి, అన్ని హంగులను పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మహాత్మా గాంధీ జయంతి కానుకగా అక్టోబర్ 2, 2026 న తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూట్యూబ్ తో పాటు అన్ని సోషల్ మీడియా వేదికలపై టాప్ ట్రెండింగ్‌లో దూసుకుపోతూ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

## హాలీవుడ్‌లో నటించాలని ఉంది.. ఆ సినిమాలో నాకు ఛాన్స్ ఇవ్వండి: విజయ్ సేతుపతి

టాలీవుడ్, కోలీవుడ్ అనే తేడా లేకుండా తన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తన కెరీర్ మరియు రాబోయే ప్రాజెక్ట్‌ల గురించి పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఇటీవల నిథిలన్ స్వామినాథన్ తనకు 'మహారాజా 2' కథను వినిపించారని, ఆ కథ వినగానే తనకు ఎంతగానో నచ్చిందని ఆయన వెల్లడించారు. నిథిలన్ ఒక అద్భుతమైన దర్శకుడని ప్రశంసించిన విజయ్ సేతుపతి, మొదటి భాగం 'మహారాజా' విడుదల కాకముందు కొందరు ఈ సినిమాపై నమ్మకం ఉంచలేదని, కానీ తాను మాత్రం సినిమా విజయం సాధిస్తుందని గట్టిగా నమ్మానని గుర్తుచేసుకున్నారు. ఇక ఈ సినిమాకు సంబంధించి తాజాగా హాలీవుడ్ నుంచి ఓ భారీ ఆఫర్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇటీవల నిర్మాత తనకు ఫోన్ చేసి 'మహారాజా' సినిమాను హాలీవుడ్‌కు అమ్మేశామని చెప్పారని, ఆ చిత్రంలో హాలీవుడ్ స్టార్ నటుడు మాథ్యూ మెక్‌కానగీ నటించబోతున్నారని తెలిపారన్నారు. ఈ విషయం విన్న వెంటనే తాను ఎంతో థ్రిల్ అయ్యానని, నిర్మాతతో మాట్లాడుతూ 'ఒక సినిమాలో నేను ఉచితంగా నటిస్తాను.. కానీ ఆ హాలీవుడ్ రీమేక్‌లో నాకు కూడా ఒక చిన్న పాత్ర ఇప్పించండి.. నేను అక్కడికి వెళ్లి నటిస్తాను' అని సరదాగా అన్నట్లు విజయ్ సేతుపతి తెలిపారు. తనకు మొదటి నుంచీ హాలీవుడ్‌లో నటించాలనే బలమైన కోరిక ఉందని, తన సినిమా అక్కడకు చేరుకోవడం తనకు ఎంతో ఆనందాన్నిస్తోందని ఆయన మనసులోని మాటలను బయటపెట్టారు. ప్రస్తుతం విజయ్ సేతుపతి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967